తహశీల్దార్ కార్యాలయంలో జెసి తనిఖీలు

ప్రజాశక్తి - ముదినేపల్లి

రికార్డులు పరిశీలిస్తున్న జెసి ధాత్రిరెడ్డి

ముదినేపల్లి తహశీల్దార్ కార్యాలయాన్ని జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి శనివారం సాయంత్రం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ధాత్రిరెడ్డి కార్యాలయంలోని రికార్డులను పరిశీలించి ప్రతి ఫైలును జాగ్రత్తగా భద్రపరచాలని తహశీల్దార్‌కు సూచించారు. ప్రస్తుత పరిస్థితుల్లో రికార్డు రూమును జాగ్రత్తగా నిర్వహించుకోవాలన్నారు. కార్యాలయాన్ని పరిశుభ్రంగా ఉంచడంతోపాటు ప్లాస్టిక్ రహితంగా తీర్చిదిద్దాలన్నారు. ప్రజాసమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ లతీఫ్ పాషా, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

ఖరీఫ్ కష్టాలు..!

- రెండు జిల్లాల్లో దాదాపు 4.50 లక్షల ఎకరాల్లో వరిసాగు
- 'ఏలూరు'లో 47 వేలు, పశ్చిమలో 50 వేల ఎకరాల్లో నాట్లు పూర్తి
- సాగునీటి కోసం రోడ్డెక్కుతున్న రైతులు
- కృష్ణా ఆయకట్టులో బీటలు వారుతున్న నారుమళ్లు
- దాదాపు 30 వేల ఎకరాల్లో సాగుపై రైతుల్లో తీవ్ర ఆందోళన
- మందకొడిగా కౌలుకార్డుల జారీ, రుణాల అందజేత

ఖరీఫ్ సాగులో అన్నదాత అష్టకష్టాలు పడుతున్నాడు. సాగునీటి కోసం రోడ్డెక్కి ఆందోళన చేయాల్సిన దుస్థితి దాపురించింది. వానలు లేక, సాగు నీరందక ఖరీఫ్ సాగు రైతులకు కత్తి మీద సాములా మారింది. ముఖ్యంగా ఏలూరు జిల్లాలోని కృష్ణా డెల్టా ఆయకట్టుకు సాగు నీరందక రైతులు పడుతున్న పాట్లు వర్ణనాతీతం.



ఏలూరు మండలం మాదేపల్లిలో బీటలు వారిన నారుమళ్లు

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో ఏలూరు జిల్లాలో 2.22 లక్షల ఎకరాల్లో రైతులు వరిసాగు చేపట్టారు. ఇప్పటి వరకూ 47 వేల ఎకరాల్లో నాట్లు వేశారు. పశ్చిమలో 2.15 లక్షల ఎకరాల్లో వరిసాగుకు రైతులు సన్నద్ధమవ్వగా, 50 వేల ఎకరాల్లో నాట్లు పూర్తయినట్లు అధికారులు లెక్కలు చెబుతున్నాయి. వానలు కురవకపోవడంతో సాగునీటి కోసం రైతులు పడుతున్న అవస్థలు చెప్పలేనివిగా మారాయి. డెల్టా ప్రాంతంలో సైతం సాగునీరు సక్రమంగా అందక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆయిల్ ఇంజన్లతో నీరు తోడుకోవాల్సిన దుస్థితి ఏర్పడింది. దెందులూరు, ఏలూరు నియోజకవర్గాల పరిధిలో దాదాపు 30 వేల ఎకరాల మేర కృష్ణా ఆయకట్టు ఉంది. కృష్ణా కాలువ ద్వారా సాగునీరు రాకపోవడంతో ఈ రెండు నియోజకవర్గాల్లో ఖరీఫ్ సాగుకు వేసిన నారుమడులన్నీ బీటలు వారుతున్నాయి. దీంతో తమకు సాగునీరు అందించాలంటూ రైతులు రోడ్డెక్కి ఆందోళనలు చేస్తున్నారు. గోదావరి నుంచి వచ్చే నీటిని కృష్ణా ఆయకట్టుకు తరలించే అవకాశం ఉండటంతో ప్రభుత్వం ఆలోచించాలని రైతులు కోరుతున్నారు. పట్టిసీమ నుంచి కృష్ణకు నీటిని తరలిస్తున్నా జిల్లాలోని కృష్ణా ఆయకట్టుకు మాత్రం సాగునీరు అందించని పరిస్థితి ఏర్పడింది. ఖరీఫ్ సాగు ఆదిలోనే ఈ విధంగా ఉంటే ముందుముందు పరిస్థితి ఏమిటనే భయం అన్నదాతను వెంటాడుతోంది. డెల్టా ప్రాంతంలోనూ సాగునీరు కోసం రైతులు ఆయిల్ ఇంజన్లు వాడాల్సి రావడంతో ఖర్చు తడిసి మోపెడవుతోంది. దీంతో సాగు పెట్టుబడి పెరిగిపోతుంది. ఎండల తీవ్రతకు నాట్లు సైతం దెబ్బతింటుండటంతో రైతులు తీవ్ర వేదనకు గురవుతున్నారు.

మందకొడిగా కౌలుకార్డుల జారీ, రుణాలు అందజేత

రెండు జిల్లాల్లో మూడు లక్షల మందికిపైగా కౌలురైతులు ఉన్నట్లు అధికారిక లెక్కలే చెబుతున్నాయి. అయినప్పటికీ కౌలుకార్డుల జారీకి సంబంధించి తీసుకున్న టార్గెట్లు మాత్రం రెండు జిల్లాల్లో తక్కువగా ఉన్నాయి. ఏలూరు జిల్లాలో 75 వేల కౌలుకార్డులు జారీ చేయాలని టార్గెట్ తీసుకోగా, ఇప్పటి వరకూ 42 వేల కార్డులు జారీ చేశారు. పశ్చిమగోదావరి జిల్లాలో 87 వేల కౌలుకార్డులు జారీ చేయాలని టార్గెట్ తీసుకోగా 60 వేల కార్డులు వరకూ జారీ చేసినట్లు తెలిసింది. రుణాల మంజూరు మరింత మందకొడిగా సాగుతోంది. ఏలూరు జిల్లాలో కౌలురైతులకు రూ.375 కోట్లు పంట రుణాలుగా ఇవ్వాలని టార్గెట్ నిర్ణయించగా, ఇప్పటి వరకూ రూ.8 కోట్లు మాత్రమే అందించారు. పశ్చిమగోదావరి జిల్లాలో కౌలురైతుల రుణాల మంజూరు పరిస్థితి నామమాత్రంగానే ఉంది. దీంతో కౌలురైతులు ఖరీఫ్ పెట్టుబడుల కోసం నానాతంటాలు పడుతున్నారు. నాట్లు నాటిన రైతులు కూలీలకు, ట్రాక్టర్ దమ్ముకు ఇచ్చేందుకు సొమ్ములు లేక ప్రయివేటు వడ్డీ వ్యాపారుల నుంచి అప్పులు తెచ్చి వ్యవసాయ సాగు చేయాల్సిన పరిస్థితి నెలకొంది. కౌలురైతులకు బ్యాంకుల నుంచి పంటరుణాలు అందించేలా ప్రభుత్వం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని అంతా కోరుతున్నారు. కార్డుల జారీ త్వరితగతిన పూర్తిచేసి రుణాలు అందిస్తేనే కౌలురైతులకు మేలు జరిగే పరిస్థితి ఉంది. లేకపోతే కౌలురైతులు ప్రయివేటు వడ్డీ వ్యాపారుల కబంధ హస్తాల్లో నలిగిపోక తప్పదు.

చేబ్రోలును దత్తత తీసుకుంటున్నా

కలెక్టర్ వెట్రిసెల్వి
ఉంగుటూరు మండలంలో ఆకస్మిక పర్యటన

ప్రజాశక్తి - ఉంగుటూరు

పారిశుధ్య కార్మికులను సత్కరిస్తున్న కలెక్టర్, ఎంఎల్ఎ

చేబ్రోలు గ్రామాన్ని తాను దత్తత తీసుకుంటున్నానని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి ప్రకటించారు. స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం మండలంలోని చేబ్రోలు, నారాయణపురం గ్రామాల్లో ఆమె ఆకస్మికంగా పర్యటించారు. తొలుత చేబ్రోలులోని అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించారు. పిల్లలతో కొద్దిసేపు ముచ్చటించారు. అంగన్వాడీ పిల్లలకు అన్ని వసతులూ ఉన్నదీ, లేనిది స్వయంగా పరిశీలించారు. గోడలపై గ్రీనరీ పెయింటింగ్, పోషణ వాటికలో మునగ మొక్కలు పెంచాలని ఆదేశించారు. చిల్డ్రన్ ఆధార్, ముఖాధార హాజరు విధానంపై ఆరా తీశారు. చేబ్రోలులోని ఉర్దూ పాఠశాలలోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలకి ప్రహరీ నిర్మాణానికి ప్రతిపాదనలు పంపాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం చేబ్రోలులోని డంపింగ్ యార్డ్ ప్రాంతాన్ని పరిశీలించారు. గ్రామంలో పారిశుధ్య కార్యక్రమాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చేబ్రోలు గ్రామాన్ని మరింత అభివృద్ధి పథంలో మరింత పరిశుభ్రంగా ఉంచే నిమిత్తం ఈ గ్రామాన్ని తాను దత్తత తీసుకుంటున్నట్లు ప్రకటించారు. గ్రామంలో పారిశుధ్య కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తున్న సర్పంచి లక్ష్మిసునీత, పారిశుధ్య సిబ్బందిని, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్‌ను ఆమె అభినందించారు. ఈ సందర్భంగా 14 మంది పారిశుధ్య కార్మికులను ఆమె దుశ్శాలువాతో సత్కరించారు. అనంతరం పారిశుధ్య కార్మికులతో కలిసి తేనీరు సేవించారు. అనంతరం ఇటీవల శిథిలావస్థకు చేరుకున్న నారాయణపురం వంతెను పరిశీలించి వంతెన నిర్మాణానికి త్వరలో చర్యలు తీసుకుంటామన్నారు. నారాయణపురంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాన్ని పరిశీలించి ఎరువుల స్టాక్, అమ్మకం తదితర అంశాలను పరిశీలించారు. ఈ కార్యక్రమాల్లో కలెక్టర్ వెంట ఉంగుటూరు ఎంఎల్ఎ పత్సమట్ల ధర్మరాజు, డిపిఒ రమాదేవి, ఎంపిడిఒ జిఆర్.మనోజ్, ఇన్‌ఛార్జి తహశీల్దార్ పూర్ణ చంద్ర ప్రసాద్, ఐసిడిఎస్ భీమడోలు సిడిపిఒ సునీల్ రాజశేఖర్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఎరువుల అక్రమ రవాణా అరికట్టాలి : కలెక్టర్

భీమడోలు రూరల్: జిల్లాలోని రైతాంగానికి ఎరువుల కొరత లేకుండా చూడాలని, అదేసమయంలో ఎరువుల అక్రమ రవాణాను అరికట్టాలని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి వ్యవసాయ శాఖాధికారులను ఆదేశించారు. భీమడోలు మండలం గుండుగొలనులో ఎరువుల దుకాణాన్ని ఆమె శనివారం అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎరువులు, పురుగుమందుల స్టాక్ వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. రిజిస్టర్లను పరిశీలించారు. ఎరువులు అమ్మే విధానాన్ని కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మోతాదుకు మించి ఎరువులు వినియోగించకుండా రైతులకు అవగాహన కల్పించాలన్నారు. నకిలీ ఎరువులు, పురుగుమందులపై ప్రత్యేక నిఘా పెట్టాలని, అటువంటి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. ఎరువులను అధిక ధరలకు అమ్మే వారిపై, అక్రమ నిల్వలు, బ్లాక్ మార్కెటింగ్ చేసేవారిపై కేసులు నమోదు చేయాలన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖాధికారి హబీబ్ భాషా, వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

పొరపాటైంది.. ఇకపై అలా జరగదు

- మున్సిపల్ కార్మికులకు కమిషనర్ క్షమాపణ
- కార్మికులను దూషిస్తే సహించేది లేదు
- సిఐటియు జిల్లా కార్యదర్శి జి.రాజు
- ఐక్యంగా పట్టణాన్ని సుందరీకరిద్దాం
- కౌన్సిల్ తరపున వైస్ ఛైర్మన్ పగడాల
- ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డ కార్మికులకు తప్పిన ప్రాణాపాయం

ప్రజాశక్తి - నూజివీడు టౌన్

కమిషనర్ దూషించారనే మనస్తాపంతో ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన మున్సిపల్ కార్మికులు కొండలరావు, పైడమ్మ దంపతులు స్థానిక ప్రభుత్వాసుపత్రిలో కోలుకుంటున్నారు. వారికి ప్రాణాపాయం లేదని వైద్యులు తెలిపారు. ఈ నేపథ్యంలో కార్మికులను కమిషనర్ వెంకటరామిరెడ్డి శనివారం పరామర్శించారు.

ఈ ఘటనపై సిఐటియు జిల్లా కార్యదర్శి జి.రాజు, మున్సిపల్ వైస్ ఛైర్మన్ పగడాల సత్యనారాయణ మున్సిపల్ కమిషనర్ వెంకటరామిరెడ్డితో చర్చించారు. నాణ్యమైన పని చేయించే నేపథ్యంలో కార్మికులను తాను దూషించిన మాట వాస్తవమేనని, ఇకపై అలాంటి పరిస్థితులు తలెత్తవని మున్సిపల్ కమిషనర్ కార్మికులకు క్షమాపణ చెప్పారు. ఇటువంటి పరిస్థితి పునరావృతం కాకుండా కార్మికులతో కలిసి పని చేస్తానని తెలిపారు. సిఐటియు జిల్లా కార్యదర్శి జి.రాజు మాట్లాడుతూ అధికారి హోదాలో కార్మికులను పనులు చేయించుకోవచ్చుని, దూషిస్తే సహించేది లేదని అన్నారు. కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాడతామని స్పష్టం చేశారు. మున్సిపల్ వైస్ ఛైర్మన్ పగడాల సత్యనారాయణ మాట్లాడుతూ ప్రభుత్వం, కౌన్సిల్ తరపున కార్మికులకు క్షమాపణ చెప్పారు. కార్మికులను అధికారులు దూషిస్తే సహించే ప్రసక్తి లేదని స్పష్టం చేశారు. కార్మికులు, అధికారులు, రాజకీయ నాయకులు, సామాజికవేత్తలు అంతా కలిసికట్టుగా పని చేసి నూజివీడు పట్టణాన్ని సుందరీకరించేందుకు కృషి చేయాలన్నారు. ఈ విషయం తెలియగానే కార్మికుల జరిగిన అన్యాయంపై చర్యలు తీసుకుంటానని మంత్రి, స్థానిక ఎంఎల్ఎ కొలుసు పార్థసారథి హామీ ఇచ్చారని, కార్మికులకు అండగా ఉంటానని చెప్పారని వివరించారు.

కొనసాగిన మున్సిపల్ కార్మికుల సమ్మె

ప్రజాశక్తి - నూజివీడు టౌన్

సమ్మెలో మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికులు

సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికులు సిఐటియు ఆధ్వర్యంలో చేపట్టిన సమ్మె ఆరో రోజు శనివారం కొనసాగింది. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయం వద్ద కార్మికులు చెవిలో పూలు పెట్టుకుని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఇంజినీరింగ్ వర్కర్స్ యూనియన్ ప్రెసిడెంట్ ఎల్.రంగారావు మాట్లాడుతూ మున్సిపాల్టీల్లో పని చేస్తున్న ఇంజినీరింగ్ కార్మికులకు గత ఏడు సంవత్సరాల నుంచి జీతాలు పెంచకపోవడం చాలా దారుణమన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని కోరారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు అప్పారావు, రామారావు తదితరులు పాల్గొన్నారు.

పోలసానిపల్లి గురుకులాన్ని వెంటనే తెరవాలి

సిపిఎం జిల్లా కార్యదర్శి ఎ.రవి

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

పోలసానిపల్లి గురుకుల పాఠశాల, జూనియర్ కాలేజీలను వెంటనే ప్రారంభించాలని, విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని, అధికారులు, ప్రభుత్వం దీనిపై వెంటనే స్పందించాలని సిపిఎం జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎ.రవి శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. భీమడోలు మండలం పోలసానిపల్లిలోని గురుకుల పాఠశాల, జూనియర్ కాలేజీ విద్యా సంవత్సరం ప్రారంభమై నెల దాటుతున్నా ఇంతవరకు ప్రారంభించకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని పేర్కొన్నారు. దాదాపు 700 మంది విద్యార్థుల భవిష్యత్తు నేడు ప్రశ్నార్థకంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై స్థానిక ఎంఎల్ఎ ధర్మరాజు పట్టించుకోకపోవడం, అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం కూటమి ప్రభుత్వ అసమర్థతను తెలియజేస్తుందని విమర్శించారు. వర్షాలకు కొన్ని భవనాలు పడిపోవడంతో ఇబ్బందులు వచ్చాయని అధికారులు చెప్పడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. ఇటీవల విద్యార్థి ఆత్మహత్య ఘటనతో అక్కడ ఇంటర్ చదువులు నిలిచిపోయాయని కుంటుసాకులు చెప్పడం తగదని పేర్కొన్నారు. ఇప్పటికైనా యుద్ధప్రాతిపదికన పోలసానిపల్లి గురుకుల పాఠశాల భవనాలు నిర్మించాలని, అవకాశం ఉన్న మేరకు మరమ్మతులు చేయాలని, ఈలోపు ప్రత్యామ్నాయ భవనాలు చూసి విద్యాబోధన సాగించాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

మున్సిపల్ కార్మికుల ఆత్మహత్యాయత్నంపై విచారణ జరపాలి

నూజివీడు మున్సిపల్ కార్మికుల ఆత్మహత్యాయత్నంపై విచారణ జరిపించాలని, అందుకు కారణమైన మున్సిపల్ అధికారిపై చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎ.రవి డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని కోరారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

మంత్రి గుమ్మడి సంధ్యారాణి

ప్రజాశక్తి - కొయ్యలగూడెం

మాట్లాడుతున్న మంత్రి గుమ్మడి సంధ్యారాణి

కూటమి ప్రభుత్వం అధికారంలోకొచ్చిన తర్వాత అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించేందుకు కృషి చేస్తోందని గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి అన్నారు. కొయ్యలగూడెం తారకరామనగర్‌లో శనివారం నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఏకలవ్య కమ్యూనిటీ హాలు వద్ద మంత్రి గుమ్మడి సంధ్యారాణి మాట్లాడుతూ టిడిపి కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీలను అమలు చేస్తుందన్నారు. జగన్‌పై విమర్శలు చేశారు. అనంతరం మంత్రి సంధ్యారాణి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అప్కాబ్ ఛైర్మన్ గన్ని వీరాంజనేయులు, ట్రైకర్ ఛైర్మన్ బొరగం శ్రీనివాసులు, టిడిపి మండలాధ్యక్షుడు పారేపల్లి నరేష్, పరింపూడి పంచాయతీ ప్రెసిడెంట్ ముప్పిడి విజయ, గంగిరెడ్ల మేఘాలదేవి, టిడిపి నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

గిరిజన విద్యార్థుల హాస్టల్ అభివృద్ధి చేయాలని వినతి

గిరిజన విద్యార్థుల హాస్టల్ అభివృద్ధి చేయాలని కోరుతూ టిఎన్ఎస్ఎఫ్ జిల్లా అధికార ప్రతినిధి పారేపల్లి పవన్ మంత్రి సంధ్యారాణికి వినతిపత్రం అందించారు. కొయ్యలగూడెంలో గిరిజన విద్యార్థులు హాస్టల్స్‌లో ఉంటూ ఇంటర్, డిగ్రీ, బి.ఫార్మసీ, అగ్రికల్చర్, ఐటిఐ వంటి ఉన్నత చదువులు చదువుకుంటున్నప్పటికీ, సౌకర్యాల కొరతతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు చెప్పారు. ఎస్‌టి బాలుర హాస్టల్‌కు సొంత భవనం లేదన్నారు. పోటీ పరీక్షల కోసం కోచింగ్ సెంటర్ ఏర్పాటు చేయాలని కోరారు. మంత్రి సంధ్యారాణి స్పందిస్తూ సంబంధిత అధికారులతో చర్చించి గిరిజన విద్యార్థుల సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

మహిళల భద్రతే పోలీసుల ప్రథమ కర్తవ్యం

ఎఎస్‌పి సూర్యచంద్రరావు

ప్రజాశక్తి - ఏలూరు స్పోర్ట్స్

మహిళల భద్రతే పోలీసుల ప్రథమ కర్తవ్యంగా విధులు నిర్వహిస్తున్నామని జిల్లా అదనపు ఎస్‌పి నక్క సూర్యచంద్రరావు అన్నారు. నగరంలోని జిల్లా పోలీస్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో శనివారం పోలవరం, ఏలూరు, నూజివీడు, జంగారెడ్డిగూడెం సబ్ డివిజన్లకు చెందిన శక్తి టీమ్‌లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శక్తి టీమ్స్ సిబ్బంది నిర్వహించాల్సిన విధులపై ఆయన అవగాహన కల్పించారు. ఎఎస్‌పి సూర్యచంద్రరావు మాట్లాడుతూ శక్తి టీమ్‌లు కళాశాలలు, పార్కులు, ఆర్‌టిసి బస్టాండ్లు, ప్రధాన కూడళ్ల వద్ద ఆకతాయిల ఆటలు కట్టడి చేస్తున్నాయన్నారు. ఆపద సమయంలో శక్తి యాప్ వినియోగించుకోవాలన్నారు. శక్తి టీమ్‌లు సైబర్ నేరాలపై కూడా పూర్తిస్థాయిలో అవగాహన కల్పిస్తున్నాయన్నారు. గుడ్, బ్యాడ్ టచ్‌లపై కూడా అవగాహన కల్పిస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో శక్తి టీమ్ ఇన్‌ఛార్జి సిఐ సుబ్బారావు, శక్తి టీమ్ ఎస్‌ఐలు, సభ్యులు పాల్గొన్నారు.

మామిడిలో అధిక లాభాలకు ప్రణాళికలు

రాష్ట్ర ఉద్యాన శాఖ కమిషనర్ చిరంజీవి చౌదరి

ప్రజాశక్తి - నూజివీడు టౌన్

మామిడి సాగులో రైతులు అధిక లాభాలు పొందే విధంగా ఉప ఉత్పత్తులు తయారు చేసే దిశగా ప్రభుత్వం ప్రణాళిక బద్ధంగా అడుగులు వేస్తోందని రాష్ట్ర ఉద్యాన శాఖ కమిషనర్ చిరంజీవి చౌదరి అన్నారు. నూజివీడు విచ్చేసిన సందర్భంగా శనివారం ఆయన మాట్లాడుతూ ఒకే రకమైన మామిడి పంట సాగు వల్ల డిమాండ్ తగ్గుతుందన్నారు. వివిధ రకాలైన వెరైటీలను సాగు చేయాలని సూచించారు. అనుభవజ్ఞులైన రైతులు, శాస్త్రవేత్తల సలహాలు, సూచనలు అనుక్షణం స్వీకరించాల్సి ఉంటుందన్నారు. ఇటీవల కాలంలో ప్రభుత్వం మామిడి రైతులకు గిట్టుబాటు ధర ప్రకటించి కొనుగోలు చేసినట్లు చెప్పారు. భవిష్యత్తులో మామిడిలో మరింతగా లాభాలు పొందే రీతిలో పల్ప్, పౌడర్, తాండ్ర, ఇతర ఉత్పత్తుల తయారీకి ప్రణాళిక రూపొందించనున్నట్లు చెప్పారు. అందుకోసం మామిడి సాగయ్యే ప్రాంతాల్లోని అనుబంధ పరిశ్రమలు స్థాపించేందుకు ప్రభుత్వం ముందడుగు వేయనున్నట్లు వివరించారు. ఇటీవల కాలంలో తోతాపురి మామిడి నాలుగు రూపాయలకు ధర నిర్ణయించడం వల్ల రాష్ట్ర ప్రభుత్వంపై రూ.300 కోట్ల అదనపు భారం పడినట్లు తెలిపారు. అయినప్పటికీ రైతుల సంక్షేమమే ధ్యేయంగా రూ.300 కోట్ల అదనపు భారాన్ని ప్రభుత్వం భరించి తోడ్పాటు అందించినట్లు తెలిపారు.

మినీ స్టేడియంను త్వరితగతిన పూర్తి చేయాలి

ఎపి గిరిజన సంఘం డిమాండ్

ప్రజాశక్తి - జీలుగుమిల్లి

ఏజెన్సీ క్రీడాకారుల సౌకర్యార్థం జీలుగుమిల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో నిర్మిస్తున్న మినీ స్టేడియంను త్వరితగతిన పూర్తి చేయాలని గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు తెల్లం రామకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సగం నిర్మాణం చేపట్టి అసంపూర్తిగా ఉన్న మినీ స్టేడియం పనులను శనివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ ఏజెన్సీ క్రీడాకారుల సౌకర్యార్థం 2018లో తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో స్టేడియం భవన నిర్మాణాన్ని సుమారు రూ.2.50 కోట్లతో ప్రారంభించారని, మొదట్లో పనులను వేగవంతంగా సాగాయని అన్నారు. తర్వాత వైసిపి ప్రభుత్వ హయాంలో కొంతమేర పనులను చేపట్టి అనంతరం నిలిపివేశారన్నారు. దీంతో స్టేడియం నిర్మాణాల చుట్టూ పిచ్చి మొక్కలు పెరిగి అధ్వానంగా తయారైందన్నారు. ఎంఎల్ఎ చిర్రి బాలరాజు సొంత మండలంలోని స్టేడియం నిర్మాణ పనులు పున:ప్రారంభించకపోవడం బాధాకరమని అన్నారు. ఏజెన్సీలో గిరిజన క్రీడాకారుల నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు ఈ స్టేడియం ఎంతగానో ఉపయోగ పడుతుందన్నారు. కూటమి ప్రభుత్వం దీనిపై దృష్టి సారించి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం సంఘం జిల్లా ఉపాధ్యక్షులు తెల్లం దుర్గారావు, సిహెచ్.కొండలరావు పాల్గొన్నారు.

ఎసిబి వలలో సబ్ ట్రెజరీ సీనియర్ అకౌంటెంట్

ప్రజాశక్తి - కైకలూరు (కలిదిండి)



ఎసిబికి చిక్కిన సీనియర్ అకౌంటెంట్

కైకలూరు సబ్ ట్రెజరీ కార్యాలయంలో ఆకస్మికంగా ఏసీబీ దాడులు జరిగాయి. ఎసిబి అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. కైకలూరు పట్టణానికి చెందిన షేక్ అబ్దుల్ సుభాని రెవెన్యూ శాఖలో అటెండర్‌గా పనిచేసి 2016లో రిటైర్డ్ అయ్యారు. వివిధ కారణాల వల్ల పెన్షన్ ఖరారు కాలేదు. తొమ్మిదేళ్లగా ప్రక్రియ జరుగుతూ మూడు నెలల క్రితం ఏలూరు ట్రెజరీ కార్యాలయం నుంచి కైకలూరు సబ్ ట్రెజరీ కార్యాలయానికి పెన్షన్, గ్రాడ్యూటీ రెండు బిల్లులను ప్రాసెస్ చేయాలని రావడంతో షేక్ సుభాని కైకలూరు సబ్ ట్రెజరీ సీనియర్ అకౌంటెంట్‌గా పనిచేస్తున్న కె.హనుమంతరావును కలిశారు. ఆయన ఫైల్ చెక్ చేసి రూ.33 లక్షలకు సుమారు రెండు శాతం రూ.66 వేలు ఇస్తే బిల్లు చేస్తామని డిమాండ్ చేయడంతో చివరికి రూ.55 వేలకు ఒప్పందం కుదుర్చుకున్నారు. మొదట విడతగా జూన్ 27వ తేదీన రూ.పది వేలు అందించడంతో ఈ నెల రెండో తేదీన రూ.26 లక్షలు బిల్లు మంజూరు చేసి సుభాని ఖాతాలో వేశారు. మిగతా సొమ్ము పెండింగ్ ఉంచారని హనుమంతరావును సుభాని అడగ్గా రూ.45 వేలల్లో ఇంకో రూ.20 వేలు ముందుగా ఇస్తే బిల్లు చేస్తామని డిమాండ్ చేశారు. దీంతో సుభాని రూ.20 వేలు ఇస్తానని, మిగిలినవి పని పూర్తయ్యాక ఇస్తాననడంతో ఒప్పందం కుదుర్చుకున్నారు. సుభాని ఎసిబి అధికారులను ఆశ్రయించారు. దీంతో ఎసిబి అధికారులు పథకం ప్రకారం శనివారం దాడి చేయగా ట్రెజరీ సీనియర్ అకౌంటెంట్ రూ.20 వేలు లంచం తీసుకుంటుండగా పట్టుబడ్డారు. ఈ సందర్భంగా ఎసిబి ఏలూరు డిఎస్‌పి వి.సుబ్బరాజు మాట్లాడుతూ కైకలూరు పరిసర ప్రాంతాల్లో ప్రభుత్వ ఉద్యోగులు ఎవరైనా లంచం అడిగితే అవినీతి నిరోధక శాఖాధికారులను ఆశ్రయించాలని కోరారు.

ఈదురుగాలులు, వర్షం

విద్యుత్‌స్తంభంపై పడిన తాటిచెట్టు
పలు గ్రామాలకు నిలిచిన విద్యుత్ సరఫరా

ప్రజాశక్తి - జీలుగుమిల్లి

విరిగిన విద్యుత్ స్తంభం

మండలంలోని రాచన్నగూడెం నుంచి బచ్చువారిగూడెం వెళ్లే రహదారి సమీపంలో శనివారం సాయంత్రం ఈదురు గాలులతో కూడిన వర్షం కురిసింది. 33 కెవి విద్యుత్ స్తంభంపై చెట్ల కొమ్మలతో పాటు తాటిచెట్టు పపడంతో స్తంభం విరిగిపోయింది. దీంతో కుక్కునూరు, వేలేరుపాడు మండలాలకు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. అప్రమత్తమైన విద్యుత్ శాఖాధికారులు కొత్త స్తంభాన్ని ఏర్పాటు చేసే పనిలో నిమగ్నమయ్యారు. ఈ నేపథ్యంలో ఆదివారం ఉదయం తొమ్మిది గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంటల వరకు రాచన్నగూడెంతో పాటు, వేలేరుపాడు, కుక్కునూరు మండలాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ పీర్ అహ్మద్ ఖాన్ తెలిపారు.

ఆర్‌జియుకెటిలో ముగిసిన అవగాహనా సదస్సు

నూజివీడు టౌన్ :ఆర్‌జియుకెటి మొదటి సంవత్సరంలో చేరిన విద్యార్థులకు నాలుగు రోజుల నుంచి నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమం శనివారంతో ముగిసింది. నూజివీడు, ఒంగోలు, శ్రీకాకుళం క్యాంపస్‌లలో కొత్తగా చేరిన విద్యార్థినులకు ఈ అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. డీన్ స్టూడెంట్ వెల్ఫేర్ ఫర్ గర్ల్స్ డాక్టర్ దుర్గాభవాని, చీఫ్ వార్డెన్ ఫర్ గర్ల్స్ డాక్టర్ గౌతమి, ఫిజికల్ డైరెక్టర్ సుబ్బలక్ష్మి, ఇతర అధ్యాపకులు ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. కొత్తగా చేరిన విద్యార్థులకు ఈ అవగాహన కార్యక్రమం ఎంతో తోడ్పడుతుందని, కష్టపడి చదివి మంచి స్థాయిలో నిలబడాలని ఆర్‌జియుకెటి రిజిస్ట్రార్, నూజివీడు క్యాంపస్ డైరెక్టర్ అమరేంద్ర కుమార్ సూచించారు. కొత్తగా చేరిన విద్యార్థులకు 21వ తేదీ నుంచి క్రమంగా తరగతులు జరుగుతాయని అధికారులు తెలిపారు.

సాగు నీరందించాలని ఎంఎల్ఎకు వినతి

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్



ఎంఎల్ఎకు వినతి అందిస్తున్న రైతు సంఘం నేతలు

ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా కృష్ణా డెల్టాకు సాగునీరందించి రైతుల పంటలు కాపాడాలని కోరుతూ రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులు, కౌలు రైతులు ఏలూరు ఎంఎల్ఎ బడేటి రాధాకృష్ణయ్య(చంటి)కు శనివారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ మాట్లాడుతూ ఏలూరు నియోజకవర్గ పరిధిలో వెంకటాపురం, పోణంగి, కొమడవోలు తదితర ప్రాంతాల్లో రైతులు వేసిన నారుమళ్లు ఎండిపోతున్నాయని చెప్పారు. కృష్ణా డెల్టాకు శివారు ప్రాంతం కావడంతో కాలువలు కూడా సక్రమంగా లేక సాగునీరు అందడం లేదని, ఫలితంగా రైతులు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గుర్రపు డెక్క, తూడు, చెత్తాచెదారం, ప్లాస్టిక్ వ్యర్థాలతో పూడికపోయిన పంట కాలువలను యుద్ధ ప్రాతిపదికన బాగు చేయాలని కోరారు. దీనిపై ఎంఎల్ఎ బడేటి చంటి మాట్లాడుతూ జల వనరుల శాఖాధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి చర్యలు చేపడతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సాగునీటి సంఘం ఉపాధ్యక్షులు ఎ.రమణ, రైతులు చిన్ని అర్జునరావు, తిరుమలశెట్టి జగదీశ్వరరావు, చిన్ని పోతురాజు, చిన్ని మోహన దుర్గాప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమానికి సేవా గుణంతో పనిచేస్తా

తెలుగు యువత నియోజక వర్గ కార్యదర్శి కొండేటి బాబి

కొండేటి బాబి

ప్రజాశక్తి - ముసునూరు

ప్రజా సంక్షేమానికి సేవా గుణంతో పనిచేస్తానని, గ్రామాభివృద్ధికి కృషి చేస్తానని ముసునూరు గ్రామ సర్పంచి కొండేటి విజయలక్ష్మి తనయుడు తెలుగుయువత నియోజకవర్గ కార్యదర్శి కొండేటి బాబి అన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రజాశక్తితో మాట్లాడారు. తెలుగుయువత నియోజకవర్గ కార్యదర్శిగా, తన తల్లి విజయలక్ష్మి సర్పంచిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత మూడేళ్ళ వైసిపి హయాంలో ఉండడం, కరోనా సమయం కావడంతో పరిస్థితులు అనుకూలంగా కలిసి రాకపోవడంతో గ్రామాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరుచేయలేదన్నారు. గతేడాది టిడిపి కూటమి అధికారంలోకొచ్చాక పలు అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. గ్రామంలో రెండు, మూడు చోట్ల తాగునీటి సరఫరాకు నూతన బోర్లు ఏర్పాటు చేశామని చెప్పారు. వీధి లైట్లు, పారిశుధ్యం, డ్రెయినేజీ వంటి సమస్యలు పరిష్కరించామన్నారు. సిల్క్‌నగర్‌లో ఎంపిటిసి నిధులతో పక్కా డ్రెయినేజీ నిర్మించడంతో పాటు గ్రామకంఠంలో అన్ని తరగతుల వారు నడిచే ప్రదేశంలో రూ.లక్షలు ఖర్చుపెట్టి శాశ్వత వంతెన నిర్మాణం చేపట్టామని తెలిపారు. ఉపాధి హామీ చట్టం ద్వారా రైతుల పంట పొలాల్లో నీటి గుంతల ఏర్పాటు చేసినట్లు చెప్పారు. బిసి, ఎస్‌సి ఏరియాలో పశువులకు, పక్షులకు నీటి తొట్టెలు నిర్మించామని, గ్రామాల్లో ప్రమాదకరంగా ఉన్న పురాతన బావులను గుర్తించి పూడ్చివేసేందుకు చర్యలు చేపట్టామని చెప్పారు. సిల్క్ నగర్‌లో రెండు కిలోమీటర్ల మేర తారు రోడ్డు నిర్మించాలని జిల్లా ఆర్‌అండ్‌బి ఎస్‌ఇ జాన్‌మోషేను కలిసి కోరామని తెలిపారు. పూడిక తీత పనులు, ఎస్‌సి ఏరియాలో నూతనంగా నిర్మించిన ఇళ్లకు తాగునీటి సదుపాయం కల్పించినట్లు చెప్పారు. చంద్రబాబు జైలులో ఉన్నప్పుడు నిరాహార దీక్షలో పాల్గొన్నట్లు తెలిపారు. జగన్ ఎంపిపి పాఠశాలలు విలీనం చేస్తూ జిఒ ఇచ్చిన సమయంలో విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు అండగా నిల్చి ఆందోళన చేపట్టామని, విలీనం కాకుండా చూశామని చెప్పారు. కరోనా సమయంలో ఉచిత రేషన్ విధానం అమలు చేయాలని, సర్పంచిగా ఉన్న మొదటి రెండు సంవత్సరాలు గ్రామాభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని సర్పంచుల భిక్షాటన కార్యక్రమంలో పాల్గొన్నట్లు చెప్పారు. సెయింట్ జోసఫ్ యూత్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశామన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద, వెనుకబడిన తరగతుల విద్యార్థులకు రూ.ఐదు వేలు ఆర్థిక సాయం అందించినట్లు చెప్పారు. నియోజకవర్గంలోని నాలుగు మండల్లాలోని 75 మంది విద్యార్థులకు ఆర్థిక సాయం చేసినట్లు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారానికి, గ్రామావృద్ధికి, పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని చెప్పారు.

ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీ

ప్రజాశక్తి - కలిదిండి

స్థానిక శ్రీ శక్తి భవన్‌లో ఉపాధి హామీ చట్టం పనులపై సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించారు. ఒకరి పేరుపై మరొకరు పని చేయడం, జియో ట్యాగింగ్ పెట్టకపోవడం, వేతన రసీదులు ఇవ్వకపోవడం వంటి గ్రామాల్లోని తనిఖీ వివరాలను డిఆర్‌పిలు వివరించారు. చేసిన పనిని రికార్డు ప్రకారం చూపిస్తే పనులు సక్రమంగా జరుగుతాయని జిల్లా ప్రొసెడింగ్ అధికారి రాజశేఖర్ అన్నారు. సిబ్బంది కొరత ఉంటే అధిగమించాలన్నారు. పొరపాట్లను అధిగమిస్తూ ఉపాధి హామీ చట్టాన్ని బలోపేతం చేయాలని ప్రోగ్రాం మేనేజర్ ఈశ్వరరావు అన్నారు. అర్హులందరికీ పని చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విజిలెన్స్ అధికారి ఎన్.బుజ్జి, స్టేట్ రిసోర్స్ పర్సన్ సింహాద్రి, జూనియర్ క్వాలిటీ కంట్రోల్ ఆఫీసర్ మణికంఠ, పంచాయతీ రాజ్ ఎఇ శ్రీనివాస్, ఎపిఒ ఆనంద్, ఫీల్డ్ అసిస్టెంట్లు, మేట్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

రోడ్డు నిర్మించండయ్యా..!

మోకాళ్ల లోతు నీటిలో ముక్కంపాడు వాసుల అవస్థలు

అధికారులు, పాలకులు స్పందించాలని వేడుకోలు

వర్షపు నీటిలో ముక్కంపాడు వాసుల అవస్థలు

ప్రజాశక్తి - చింతలపూడి

చిన్నపాటి వర్షమొచ్చినా ఆ గ్రామానికి ఇబ్బందే. తుపాను వంటివి అయితే రాకపోకలు బంద్. రోడ్డు వేయాలని పలుమార్లు అధికారులకు, ప్రజాప్రతినిధులకు గ్రామస్తులు మొర పెట్టుకున్నా పట్టించుకోని పరిస్థితి. ఇది మండలంలోని ప్రగడవరం పంచాయతీ ముక్కంపాడు గ్రామం దుస్థితి. శుక్రవారం రాత్రి కురిసిన వర్షానికి మోకాళ్ల లోతు వరకు నీరు నిల్వడంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కూరగాయలు, నిత్యావసర వస్తువుల కోసం కిలోమీటర్ల దూరంలో ఉన్న ప్రగడవరం గ్రామానికి వెళ్లాల్సిందే. రోడ్డుకు ఇరువైపులా పెద్ద పెద్ద మట్టి దిబ్బలు వేయటంతో నీరు బయటకు వెళ్లటానికి వీలు లేక రోడ్డుపై నిలిచిపోతుందని గ్రామస్తులు వాపోతున్నారు. పాఠశాలకు, కళాశాలకు వెళ్లే విద్యార్థులు, ఉద్యోగాలకు వెళ్లే వారు నానా అవస్థలు పడుతున్నారు. కలెక్టర్, ఎంఎల్‌ఎ స్పందించి రోడ్డు నిర్మించాలని, కనీసం ఎత్తుగా గ్రావెల్ రోడ్డు అయినా వేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ఆర్‌అండ్‌బి రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు

జంగారెడ్డిగూడెం డిఇ హరికృష్ణ

ప్రజాశక్తి - జంగారెడ్డిగూడెం

జంగారెడ్డిగూడెం డివిజన్ పరిధిలో ఆర్‌అండ్‌బి రోడ్ల అభివృద్ధికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని జంగారెడ్డిగూడెం ఆర్‌అండ్‌బి డిఇ సిహెచ్.హరికృష్ణ తెలిపారు. డివిజన్ పరిధిలోని పోలవరం, కొయ్యలగూడెం, బుట్టాయగూడెం, జంగారెడ్డిగూడెం, టి.నరసాపురం, జీలుగుమిల్లి, కుక్కునూరు, వేలేరుపాడు, మండలాల పరిధిలోని ఆర్‌అండ్‌బి రోడ్ల అభివృద్ధికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని, అవి వివిధ దశల్లో ఉన్నాయని చెప్పారు. బుట్టాయగూడెం, దొరమామిడి, పూలికాపాడు రోడ్డుకు రూ.తొమ్మిది లక్షలు మంజూరయ్యాయని, మూడు కిలో మీటర్ల రోడ్డు పూర్తి కావచ్చిందని తెలిపారు. యర్నగూడెం-పొంగుటూరు మధ్య కన్నాయిగూడెం గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను త్వరలో ప్రారంభిస్తామన్నారు. టి.నరసాపురం-కామవరపుకోట మధ్య ఎనిమిది కిలో మీటర్ల కేతవరం రోడ్డు పనులు రూ.రెండు కోట్లతో చురుగ్గా సాగుతున్నాయన్నారు. కుక్కునూరు మండలం బూర్గంపాడు అశ్వారావుపేట మధ్య 40 కిలోమీటర్ల రోడ్డు నిర్మాణం రూ.34 కోట్లతో పూర్తి చేశామన్నారు. దేవులపల్లి-జంగారెడ్డిగూడెం రోడ్డు పనులు రూ.90 లక్షలతో జరుగుతున్నాయన్నారు. జంగారెడ్డిగూడెం పట్టణంలోని బోసుబొమ్మ సెంటర్ నుంచి నిర్మల హాస్పిటల్ వరకు రూ.రెండు కోట్ల ప్రతిపాదనలు పంపామన్నారు. మండల పరిషత్ కార్యాలయం నుంచి బైపాస్ వరకు రూ.80 లక్షలు మంజూరయ్యాయని తెలిపారు. టెండర్లు ఖరారైన వెంటనే ఈ పనులు చేపడతామన్నారు. లక్కవరం-దేవులపల్లి రోడ్డు నిర్మాణానికి రూ.70 లక్షలు, శ్రీనివాసపురం పందిరిమామిడిగూడెం మధ్య 19 కిలోమీటర్ల రోడ్డు నిర్మాణానికి రూ.70 లక్షలతో ప్రతిపాదనలు పంపామన్నారు. జల్లేరు వాగుపై పట్టెన్నపాలెం వద్ద కోటి రూపాయలతో చప్టా నిర్మాణం చేపట్టామన్నారు. ఈ పనులు పూర్తి కావొచ్చాయన్నారు. బైనేరు వాగుపై కూడా బ్రిడ్జి నిర్మాణానికి రూ.3.50 కోట్లు మంజూరయ్యాయని, టెండర్లు ఖరారైన వెంటనే పనులు చేపడతామని తెలిపారు.

ఏలూరు సిటీ : పరిసరాలు శుభ్రం చేస్తున్న జెడ్‌పి చైర్‌పర్సన్ పద్మశ్రీ

ఘనంగా 'స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర'

ప్రజాశక్తి - ఏలూరు సిటీ

స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం సత్రంపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే హానికర ప్రభావాలను వివరించారు. విద్యార్థులు, సిబ్బందితో కలిసి పాఠశాల పరిసరాలను శుభ్రం చేశారు. విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. 16వ డివిజన్ వంగాయగూడెంలోని చేపల చెట్టు సెంటర్‌లో ప్లాస్టిక్ నిర్మూలనపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎంఎల్‌ఎ బడేటి చంటి మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబుతో కలసి ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. శానిటేషన్ పనుల్లో ఉత్తమ పనితీరు కనపరిచిన ముగ్గురు పారిశుధ్య సిబ్బందికి ప్రోత్సాహకంగా గతంలో ప్రకటించిన విధంగా ఎంఎల్‌ఎ తన సొంత నగదు ఒక్కొక్కరికి రూ.ఐదు వేలు, షీల్డు అందించారు. పలువురు సిబ్బందికి హెల్త్ కార్డులు అందించారు.

ఏలూరు స్పోర్ట్స్ : నగరంలోని జిల్లా పోలీసు కార్యాలయం సమీపంలో ఉన్న పోలీస్ స్టోర్ వద్ద ఎఎస్‌పి సూర్యచంద్రరావు ఎఆర్ సిబ్బందితో కలిసి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆ పరిసర ప్రాంతాల్లో మొక్కలు నాటారు.

నూజివీడు టౌన్ :మండలంలోని మీర్జాపురం జెడ్‌పి హై స్కూల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో సబ్ కలెక్టర్ స్మరణ్‌రాజ్ పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ముఖ్య కార్యనిర్వాహణ అధికారి ఎం.శ్రీహరి, ఎంపిడిఒ చెన్నా రాఘవేంద్రనాథ్, ఎంఇఒ జమలయ్య పాల్గొన్నారు. పట్టణంలోని ప్రొహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్ ఆవరణలో కార్యక్రమం నిర్వహించారు. ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ ఎ.మస్తానయ్య ప్రతిజ్ఞ చేయించారు. నూజివీడు ప్రధాన రహదారుల్లో ప్రజలకు చేనేత చేతి సంచులను పంపిణీ చేశారు. నూజివీడు పురపాలక సంఘం ఆధ్వర్యంలో ర్యాలీలు, మానవహారం వంటి కార్యక్రమాలు నిర్వహించి స్వచ్ఛత ప్రతిజ్ఞ చేశారు.

పోలవరం : మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో తహశీల్దార్ సాయిరాజు, ఎంపిడిఒ సిహెచ్.శ్రీనివాస్‌బాబు, ఎంపిపి సుంకర వెంకటరెడ్డి పాల్గొన్నారు. ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేశారు. కొత్త పట్టిసీమ గ్రామంలో మైగాపుల విజయదుర్గ ఆధ్వర్యంలో నిర్వహించారు.

ముసునూరు : మండల పరిధిలోని ముసునూరు, వేల్పుచర్ల, చింతలవల్లి గ్రామ శివారు గోగులంపాడు గ్రామాల్లో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి ఆయా గ్రామాల్లో ర్యాలీ నిర్వహించి గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఎంపిడిఒ బసవరాజు అచ్యుత సత్యనారాయణ, తహశీల్దార్ డి.ప్రశాంతి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ ఉపాధ్యాయ సిబ్బంది, వైద్య సిబ్బంది, పంచాయతీ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

చింతలపూడి : టిడిపి పట్టణ అధ్యక్షులు తాటి అప్పారావు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో చింతలపూడి ఎంఎల్‌ఎ సొంగా రోషన్‌కుమార్ పాల్గొన్నారు. నగర పంచాయతీ కమిషనర్ రాంబాబుతో కలిసి ప్రజలతో ప్రతిజ్ఞ చేయించి ర్యాలీ చేశారు.

ఏలూరు అర్బన్ : స్థానిక అల్లూరి సీతారామరాజు స్టేడియం వెనుక ఉన్న ఏలూరు ఎక్సైజ్ పోలీస్ స్టేషన్లో ఎక్సైజ్ సిఐ ధనరాజ్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎక్సైజ్, ప్రొహిబిషన్ జిల్లా అధికారి ఎ.ఆవులయ్య మాట్లాడారు. పర్యావరణ పరిరక్షణకు పాటుపడతామని స్థానికులతో ప్రమాణం చేయించారు. అనంతరం స్థానికులకు జ్యూట్, కాటన్ బ్యాగులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ పాండురంగారావు, సిఐ శ్రీకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

జంగారెడ్డిగూడెం : మండలంలోని తాడువాయి పిహెచ్‌సిలో ర్యాలీ, అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆసుపత్రి ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా డాక్టర్ కె.అశోక్‌కుమార్, డాక్టర్ మనోజ్ఞ మాట్లాడారు. అరుంధతీపేట పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్ నాగ దుర్గారావు, తాడువాయి మెయిన్ పాఠశాల ఉపాధ్యాయులు ఎన్.ధర్మరాజు మొక్కలు నాటారు. మున్సిపల్ చైర్ పర్సన్ బత్తిన నాగలక్ష్మి, కమిషనర్ వెంకట రమణ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు.

జీలుగుమిల్లి : మండల వ్యాప్తంగా ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ నిఖిల్ మధు శరణ్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు చిర్రి జగదాంబ, సున్నం ఉషారాణి, పంచాయతీ కార్యదర్శులు, హెల్త్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ముదినేపల్లి : మండలంలోని అన్ని గ్రామాల్లో ర్యాలీలు నిర్వహించారు. గురజ, చేవూరు, ముదినేపల్లి గ్రామాల్లో నిర్వహించిన కార్యక్రమంలో ఇఒపిఆర్‌డి అశోక్ పాల్గొని మాట్లాడారు. ఆయా గ్రామాల్లో హోటల్ యజమానులకు, వ్యాపారులకు క్యారీ బ్యాగులు, ప్లాస్టిక్ గ్లాసులు వాడరాదంటూ నోటీసులు జారీ చేశారు. అనంతరం గ్రామాల్లో మానవహారం, ర్యాలీలు, ప్రతిజ్ఞలు చేయించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ వై.రామకృష్ణ, ఆయా గ్రామాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కొయ్యలగూడెం : పరింపూడి పంచాయతీలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ, సర్పంచి, పంచాయతీరాజ్ ఎఇ, ఎంఇఒ, తదితరులు పాల్గొన్నారు.

కారాగార సిబ్బంది బాధ్యతగా పనిచేయాలి

ప్రజాశక్తి - చింతలపూడి

కారాగారంలో సిబ్బంది బాధ్యతగా పని చేయాలని చింతలపూడి జూనియర్ సివిల్ జడ్జి సిహెచ్.మధు అన్నారు. పట్టణంలోని కారాగారాన్ని ఆయన శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా నిందితుల కేసు వివరాలు, వారికి అందిస్తున్న ఆహార పదార్థాలు, తాగునీటి సౌకర్యాలు, అనారోగ్యంగా ఉన్నవారికి అందించే వైద్య సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు. వంటశాలను, స్టోర్ రూమ్‌ను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపకారాగార పర్యవేక్షణాధికారి కృపానందం, జైలు సిబ్బంది, ప్యానల్ లాయర్స్ జి.విజయరావు, పిఎల్‌వి బి నాగార్జునసాగర్ పాల్గొన్నారు.

రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి

జంగారెడ్డిగూడెం డిఎస్‌పి యు.రవిచంద్ర

ప్రజాశక్తి - చింతలపూడి

విద్యార్థుల భద్రతపై డ్రైవర్లకు ఉన్న బాధ్యత ఎంతో ముఖ్యమైందని, వాహనాలను నిబంధనలకు అనుగుణంగా నడపాలని, భద్రతా ప్రమాణాలు పాటించాలని జంగారెడ్డిగూడెం డిఎస్‌పి యు.రవిచంద్ర హితవు పలికారు. చింతలపూడి, ధర్మాజీగూడెం పోలీస్ స్టేషన్ల పరిధిలో ఉన్న పాఠశాలలకు, కాలేజీలకు విద్యార్థులను రవాణా చేసే బస్సుల డ్రైవర్లకు రహదారి ప్రమాదాల నివారణ కోసం శనివారం ప్రత్యేక అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్‌పి మాట్లాడుతూ విద్యార్థులను తరలించే పాఠశాల, కాలేజీ బస్సుల డ్రైవర్లకు రహదారి ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు. చింతలపూడి సిఐ క్రాంతికుమార్ మాట్లాడుతూ రోడ్డు భద్రతా నిబంధనలు, ట్రాఫిక్ రూల్స్ పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఐ సతీష్‌కుమార్ పాల్గొన్నారు.

ప్రతిభ పాఠశాలలో విద్యార్థి ఎన్నికలు

ప్రజాశక్తి - జంగారెడ్డిగూడెం

స్థానిక ప్రతిభ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శనివారం విద్యార్థి సంఘ ఎన్నికలు చాలా ప్రతిష్టాత్మకంగా నిర్వహించారు. ఎన్నికల అధికారిగా తమ్మయ్య, ఇంకా వివిధ రకాల విధుల్లో చిరంజీవి, చిన్న రాజా, వెంకట్రావు, సుబ్బలక్ష్మి, భరత్, సాయి, మిగిలిన ఉపాధ్యాయులు పాల్గొన్నారు. డైరెక్టర్ సుభాష్ రెడ్డి విద్యార్థులకు ఎన్నికల పట్ల అవగాహన, ఆవశ్యకతను వివరించారు. 90 శాతం విద్యార్థులు ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎస్‌పిఎల్, డిఎస్‌పిఎల్, సెక్రటరీ, జాయింట్ సెక్రెటరీ, లేడీస్ రిప్రజెంటేటివ్, స్పోకెన్ ఇంగ్లీష్ లీడర్, లిటరరీ అసోసియేషన్, మెమొరీ క్లబ్ లీడర్స్, కల్చరల్ ఆక్టివిటీస్ ప్రతినిధులు ఇలా రకరకాల విభాగాలకు అభ్యర్థులను ఎన్నుకొనే ప్రక్రియ జరిగింది. అనంతరం ప్లాస్టిక్ రహిత పాఠశాలను నెలకొల్పుతామని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ రోజా రెడ్డి, డైరెక్టర్లు సత్యనారాయణ రెడ్డి, సుభాష్ రెడ్డి, సింధూషా రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

21, 22 తేదీల్లో సిపిఎం జిల్లా విస్తృత సమావేశాలు

ప్రజాశక్తి - ద్వారకాతిరుమల

ఈ నెల 21, 22 తేదీల్లో సిపిఎం జిల్లా విస్తృత సమావేశాలు ద్వారకాతిరుమలలో నిర్వహించనున్నట్లు ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్.లింగరాజు, మండల ఆర్గనైజర్ కట్ట భాస్కరరావు తెలిపారు. ఈ మేరకు వారు శనివారం స్థానిక ఉపాధ్యాయ భవనంలో కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆర్.లింగరాజు మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా ఎంపికైన 200 మంది కార్యకర్తలు హాజరవుతున్నట్లు తెలిపారు. స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వ నిర్ణయాలతో పామాయిల్ రేటు తగ్గిపోతుందన్నారు. పెదవేగి పామాయిల్ ఫ్యాక్టరీని ప్రభుత్వ రంగంలోనే కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు పి.నాగరాజు, ఆదికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

'రోజాపై భానుప్రకాష్ అనుచిత వ్యాఖ్యలు బాధాకరం'

ఏలూరు సిటీ :మాజీ మంత్రి ఆర్‌కె.రోజాపై అనుచిత వ్యాఖ్యలు చేసిన నగరి ఎంఎల్‌ఎ భానుప్రకాష్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని వైసిపి మహిళా అధ్యక్షురాలు కేసరి సరిత డిమాండ్ చేశారు. ఏలూరులోని వైసిపి జిల్లా కార్యాలయంలో శనివారం నిర్వహించిన పత్రిక సమావేశంలో ఆమె మాట్లాడారు. మహిళలపై భాను ప్రకాష్ అనుచిత వ్యాఖ్యలు చేయడం బాధాకరమన్నారు. చంద్రబాబు తక్షణమే ఆయనపై చర్యలు తీసుకుని పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని కోరారు. ఈ సమావేశంలో వైసిపి మహిళా విభాగ ఉపాధ్యక్షురాలు ఝాన్సీ, కార్పొరేటర్ జుజ్జువరపు విజయనిర్మల, ఆరో డివిజన్ ఇన్‌ఛార్జి కునపురాజు తులసి వర్మ, స్రవంతి, జెడ్‌పిటిసి లీల, మహిళలు పాల్గొన్నారు.

స్మార్ట్ మీటర్లు బిగిస్తే పగలగొట్టండి

ప్రజాశక్తి - కుక్కునూరు

వైసిపి విధానాలనే కూటమి ప్రభుత్వం అవలంబిస్తూ ప్రజలను స్మార్ట్ మీటర్ల మాటున దగా చేస్తుందని సిపిఐ జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణచైతన్య, సహాయ కార్యదర్శి బండి వెంకటేశ్వర్లు చెప్పారు. మండల కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో మండల కార్యదర్శివర్గ సభ్యులు సోమరాజు అధ్యక్షతన మండల కౌన్సిల్ సమావేశం శనివారం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా హాజరైన కృష్ణచైతన్య, వెంకటేశ్వర్లు మాట్లాడారు. స్మార్ట్ మీటర్లు బిగించడాన్ని తక్షణమే ఆపకపోతే మరో బషీర్ బాగ్ ఉద్యమానికి ప్రజలు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఒంగోలులో ఆగస్టు 23, 24, 25 తేదీల్లో జరిగే పార్టీ రాష్ట్ర 28వ మహాసభను జయప్రదం చేయాలని కోరారు.

నేరాలు - ఘోరాలు

గుర్తు తెలీని మృతదేహం కలకలం

కలిదిండి : సిబి కెనాల్‌లో గుర్తు తెలీని మృతదేహం లభ్యమైనట్లు ఎస్‌ఐ వి.వెంకటేశ్వరరావు తెలిపారు. మృతునికి సుమారు 35 నుంచి 40 ఏళ్ల వయస్సు ఉంటుందని చెప్పారు. సుమారు రెండు రోజుల క్రితం గుడ్లవల్లేరు నుంచి కోరుకొల్లు వచ్చే సిబి కెనాల్‌లో కొట్టుకొచ్చినట్లు గుర్తించామన్నారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజల పక్షం
పత్రిక పంపిణీలో ఇబ్బందులున్నవారు ఈక్రింది నెంబర్లను సంప్రదించండి
ఏలూరు జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 94900 99190
పశ్చిమగోదావరి జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 83339 88814

In the Court of the Senior Civil Judge at Amalapuram

O.S. 98/2015

Between:
1. V.V.Subrahmanya Sarma (died) Lr's
2. T.Bala Tripura Sundari & Others ...*Plaintiffs*

AND

Indraganti Indira @ Dasaraju & Others ...*Defendants*

Notice U/Or 20 R 5 CPC

పై దావా గ్రంథంలో 7వ ప్రతివాది అయిన విస్సాప్రగడ లవకుమార్ గారు చనిపోయినందున వారి వారసులు అయిన 1. విస్సాప్రగడ విశాలాక్షి మరియు వారి కుమార్తు విస్సాప్రగడ శ్రీ చరణ్ లను పార్టీలుగా చేర్చమని కోరుతూ వేసిన పిటీషనులో శ్రీ కోర్టు వారి ఆదేశానుసారము వారికి తెలియజేయునది వారికి తెలియచేయునది. **ది. 25-7-2025వ తేదీన** పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని **ఉదయం గం॥ 10.30 ని॥లకు** హాజరై వారి అభ్యంతరములను తెలియచేయవలెను. లేని యెడల వారి పరోక్షంలో తీర్మానం జరుగునని తెలియచేయడమైనది.

(By Order of the Hon'ble Court)

K.L.R.PRAKASH
Advocate, Notary
Rajahmundry Rajahmundry
12-7-2025 Cell: 8639631123

మహారాజశ్రీ మూడవ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) ఏలూరు

I.A.280/2024
O.S.332/2024

బిట్వీన్:
గోనినేని పద్మశ్రీ ..Plaintiff
And
వీరవాసరపు నాగ సత్యకిరణ్ కుమార్ ...ప్రతివాది

Plaintiff దాఖలు చేసిన పబ్లికేషన్

పై నెంబరు గల దావాలో ప్రతివాది అయిన వీరవాసరపు నాగ సత్య కిరణ్‌కుమార్ తండ్రి సూర్యనారాయణ, ప్లాట్‌నెం.T2, దేవాయి స్వర్ణ రెసిడెన్సీ, 4th ఫ్లోర్, RTC కాలనీ, సత్రంపాడు, ఏలూరు అను వారు పై నెంబరు గల దావాలో మరియు I.A.No.280/2024 లో ది.**30-07-2025** పై కోర్టులో ఉదయం 10.30 ని॥లకు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరు అయ్యి తమ ఆక్షేపణలు తెలుపుకోగలరు. లేనియెడల తమ పరోక్షమున తీర్మానం చేయబడును.

N.RAMU
Advocate, R.R.Pet,
Eluru-2. Cell:994831244

నోటీసు

మహారాజశ్రీ ఏలూరు అడిషినల్ జడ్జి (సీనియర్ డివిజన్)వారి కోర్టు

ఇ.ఎ.నెం. 337/2024 ఇన్ ఇ.పి.నెం. 4/2022 ఇన్ ఒ.ఎస్. 271/16

బిట్వీన్:-
సోమిశెట్టి శ్రీనివాసులు ...D.H.R
Vs
యనమండ్ర దుర్గాప్రసాద్ (Died) అండ్ అదర్స్
జె.డి.ఆర్స్/ప్రపోస్డ్ పార్టీలు

R3. యనమండ్ర శ్రీరామలక్ష్మి,
W/o. దుర్గాప్రసాద్,
డోర్ నెం. 11-111,
నియర్ శాంతి కాన్వెంట్,
కమ్మవారి వీధి, భీమడోలు

ఇందుమూలముగా మీకు తెలియజేయునది ఏమనగా పై కోర్టు నందు మిమ్ములను చనిపోయిన వై. దుర్గాప్రసాద్ తరుపున వారసులుగా చేర్చమని కోరుచూ పిటీషనర్ పిటిషన్ దాఖలు చేసినారు. కావున మీరు **ది. 06-08-2025వ సం. తేదిన** పై కోర్టులో **ఉదయం గం. 10-30 ని॥లకు** మీరు స్వయంగా గాని, వకీలు ద్వారా హాజరు అయ్యి మీకు గల ఆక్షేపణములను తెలియపరచవలెను. లేని యెడల మీ పరోక్షములో సదరు పిటిషను విచారించబడునని తెలుసుకునేది.

వి.జోత్స్న
ఏలూరు పిటిషనర్ బై డి.హెచ్.ఆర్
తేది:19-07-2025 ఏలూరు

నోటీసు

ఇన్.ది.కోర్టు ఆఫ్ ఫస్ట్ అడిషినల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) ఏలూరు

ఒ.ఎస్.నెం. 463/2024

బిట్వీన్ :
శ్రీ సాయికృష్ణ ఏజెన్సీస్
రిప్రజెంటెడ్ బై ప్రొప్రైటర్ M.N.V.మురళీకృష్ణ ...వాది
And
శ్రీ సత్యనారాయణ, ఇరిగేషన్స్, ప్రొప్రైటర్
కె.మోహన్ కుమార్ ...ప్రతివాది
To.
సత్యనారాయణ, ఇరిగేషన్స్, ప్రొ.కె.మోహన్ కుమార్, వేగివాడ, పెదవేగి మండలం.

పై దావాలో మీరు ఉద్దేశ్యపూర్వకముగా కోర్టు సమన్లు తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీకోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం **ది.31-07-2025**వ తేదీన ఉదయం 10.30 గంటలకు పైకోర్టు నందు మీరు స్వయంగా గాని లేక వకీల్ ద్వారా గాని హాజరై పై దావా నందలి మీ ఆక్షేపణలు తెలియపరచుకునేది, లేని యెడల మీ పరోక్షమున దావా తీర్మానించబడును, అని తెలుసుకునేది.

ఏలూరు **వి.హర్షవర్ధన్**
తేది.19-07-2025 అడ్వకేట్, ఏలూరు.

IN THE COURT OF THE MOTOR ACCIDENT CLAIMS TRIBUNAL (HONBLE V ADDL. DISTRICT JUDGE) ELURU

M.V.O.P.97/2025

Between:
Nallagachu Chetaneswar ...Petitioner
&
Parvathaneni Ramakrishna & Others ...Respondents

పై నంబర్ గ్రంథంలో R1 పర్వతనేని రామకృష్ణ వెంకటేశ్వరరావు, డ్రైవర్ ఆఫ్ మారుతీ సుజుకి వేగనర్ 2XI AGS బీరింగ్ నెం.AP 39 KK 1717, R/o.D.No.C-131, దుగ్గిరాల గ్రామం, పెదవేగి మండలం. R3: యునైటెడ్ ఇండియా ఇన్సురెన్స్ కంపెనీ లి॥, Rep by its డివిజినల్ మేనేజర్ ఆర్‌ఆర్ అప్పారావు వీధి, విజయవాడ, కృష్ణాజిల్లా. అనువారికి నోటీసులు అమలు కొరకు పైకోర్టు వారి ఎదుట **ది.30-7-2025 తేది ఉదయం 10.30 ని॥లకు** స్వయంగా గాని వకీలు గారి ద్వారా గాని హాజరు అయి తమ ఆక్షేపణలు తెలుపుకోగలరు. లేనియెడల దావా సంగతులు తమ పరోక్షమున తీర్మానించెదరు.
(శ్రీకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

కొండా యశ్వంత్
అడ్వకేట్, ఏలూరు.

ప్రకటన

మహారాజశ్రీ నరసాపురం ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో

I.A.No.633/2024 & I.A.No.349/2018 in O.S.No.63/2018

Between:
కాసా సుబ్బారావు & వగైరాలు ...పిటిషనరులు/వాదులు
And
మోక ప్రసాదు & వగైరాలు ...రెస్పాండెంటులు/ప్రతివాదులు
To.
2nd Respondent/2nd Defendant:
Moka Vijaya Kumar, S/o.Vara Prasad @ Prasad, Private Employee, Maddipeta, H/o.Chinthaparru, Palakol Mandal, W.G.Dt.

పై నెంబరు పిటిషనులో 2 రెస్పాండెంటు /2వ ప్రతివాది హాజరు నిమిత్తం ది.**13-08-2025** సం॥తేదికి వాయిదా వేసి ఉన్నారు. కావున సదరు వాయిదా రోజున పై కోర్టు వారి ఎదుట ఉదయం 10.30 ని॥లకు స్వయంగా కానీ న్యాయవాది ద్వారా కానీ హాజరు అయి మీ వాదన దాఖలు చేసుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమందు పిటిషను ముందు గ్రంథము జరుపబడును.
(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

మేడపాటి వెంకట రామారెడ్డి
నరసాపురం న్యాయవాది
ది.18-07-2025 పాలకొల్లు, ప.గో.జిల్లా.

ప్రకటన

మహారాజశ్రీ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) నర్సాపురం వారి కోర్టులో

H.M.O.P.No.137/2024

బిట్వీన్:
వానా రాజశ్రీ అనే తాళ్ల రాజశ్రీ ...Petitioner
అండ్
వానా సురేష్‌కుమార్ ...Respondent
టు,
వానా సురేష్, తండ్రి గంగాధర్ రావు, వాలమర్రు గ్రామం, పాలకొల్లు మండలం, ప.గో.జిల్లా.

పై నంబరు పిటిషనులో పిటిషనరు మీ నుండి విడాకులు కోరుతూ పై కోర్టులో దాఖలు చేసి, పై కోర్టు నుండి మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపించిననూ మీరు పిటిషనరును ఇబ్బంది పెట్టాలనే ఉద్దేశ్యంలో నోటీసులు తీసుకోకుండా కాలయాపన చేస్తున్నారు. అందుకు శ్రీకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం Substitute సర్వీస్ గా ఈ పేపర్ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా, మీ యొక్క హాజరు నిమిత్తం శ్రీకోర్టు వారు ది.**7-8-2025** సం. తేదీన వాయిదా వేసియున్నారు. కావున ది.**7-8-2025** సం.తేదిన ఉదయం 10 గంటలకు మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని శ్రీకోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

గూడూరి శంభూప్రసాద్
నరసాపురం అడ్వకేట్, నరసాపురం/పాలకొల్లు
తేది.16-07-2025 సెల్: 9490988095

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) - కమ్ - జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో, నరసాపురం

O.S.No.141/2024

బిట్వీన్ :
కంబాల సుధాకర్ ...వాది
అండ్
బట్టు కమలకుమార్ & వగైరా ...ప్రతివాదులు
సమన్స్ టు :
D4: Battu Suresh, S/o.Late Satyanarayana, Age 37 Yrs, Male, Cultivation, D.No.17-2-14, 24th ward, Rustumbada, Narsapur, Narsapur Mandal, West Godavari District.

మీరు వాది కంబాల సుధాకర్, కంబాల నరసింహమూర్తి (Late) వారికి చెల్లించవలసిన బాకీ చెల్లించనందున ప్రిన్సిపల్ సివిల్ జడ్జి జూనియర్ డివిజన్)-కమ్ జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో శ్రీకోర్టు వారి ద్వారాను రిజిష్టరు పోస్టు ద్వారాను దావా సమన్లు పంపించినను అవి అమలు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా **ది.12-8-25 సం॥రం తేదీన ఉదయం గం.10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియచేయడమైనది.

చేగొండి శ్రీరంగరామమోహన్ బాలాజీ
అడ్వకేట్,
తేది.18-7-2025 నర్సాపూర్, ప.గో.జిల్లా.

గౌరవనీయులైన 3వ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) ఏలూరు

I.A.186,187,188/2024
O.S.540/2022

Between:
హర్షిత్ తాళం ...Plaintiff
And
R-3: ఘంటశాల పవన్ కళ్యాణ్, S/o.Late రామచంద్రవరప్రసాద్ @ మూర్తి రాజు, 25 సం॥లు,
R-4: ఘంటశాల ఖ్యాతి పుష్పశ్రీ ...రెస్పాండెంట్స్
D/o.Late రామచంద్రవరప్రసాద్ @ మూర్తి రాజు, 23 సం॥లు, D.No.24B-3-10, Opp.ప్రభా హాస్పిటల్, పత్తేబాద, ఓల్డ్ వేదరాజ్ థియేటర్ దగ్గర, ఏలూరు, ఏలూరు జిల్లా.

పై నెంబరులో 3 మరియు 4 రెస్పాండెంటులు అయిన మీరు పైన పేర్కొన్న పైకోర్టు వారి ఎదుట హాజరు అగుటకు గాను వాయిదా ది.**11-8-2025**వ తేదీన ఉన్నది. సదరు తేదీన ఉదయం 10.30 ని॥లకు పైకోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని లేదా మీ న్యాయవాది ద్వారా గాని హాజరు అయ్యి మీ ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనిచో మీ పరోక్షమునందు తీర్మానించుదురు.
//కోర్టు వారి అనుమతితో//

ఏలూరు చోడే శ్రీనివాస్
తేది.18-7-2025 Plaintiff తరుపు న్యాయవాది
సెల్: 9290822001

మహారాజశ్రీ Vవ అడిషనల్ జిల్లా జడ్జి వారి కోర్టులో, ఏలూరు జిల్లా, ఏలూరు

ఎం.వి.ఓ.పి.నెం.107/2025

బిట్వీన్:
ముల్పూరి నాగ రాజ్యకుమారి & ఇతరులు ...పిటీషనర్స్
&
వీరంకి శివకృష్ణ & ఇతరులు ...రెస్పాండెంట్స్

STEPS PETITION FILED BEHALF OF THE PETITIONER UNDER ORDER-5 RULE - 20 of C.P.C.

పై నంబరు గ్రంథంలో 1వ రెస్పాండెంట్ శ్రీవీరంకి శివకృష్ణ, తండ్రి శ్రీనివాసరావు, స్కూల్ బస్ డ్రైవర్ నెం.AP 16TJ 1526, R/o.పమిడి ముక్కల గ్రామం, కృష్ణా జిల్లా. 3వ రెస్పాండెంట్ శ్రీ డివిజినల్ మేనేజర్ టాటా ఎఐజి జనరల్ ఇన్సురెన్స్ కంపెనీ, R/o.D.No.22C-1-58, 3rd ఫ్లోర్, సాయి హేమలత ప్లాజా, పవర్‌పేట, ఏలూరు. అనువారికి నోటీసులు అమలు కొరకు పైకోర్టు వారి ఎదుట ది.30-7-2025 తేది ఉదయం 10.30 ని॥లకు స్వయంగా గాని వకీలు గారి ద్వారా గాని హాజరయి తమ ఆక్షేపణలు తెలుపుకోగలరు. లేని యెడల దావా సంగతులు తమ పరోక్షమున తీర్మానించెదరు.
(శ్రీకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

బద్ది వరహాలరావు, బద్ది శిరీష
బద్ది అవినాష్, అడ్వకేట్స్,
ఏలూరు. సెల్: 9440653935.

మహారాజశ్రీ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) కోర్టు, నరసాపురం

Creditor I.P.No.1/2024

Between:
భోగిళ్ళ పాపరావు ...పిటీషనర్
మరియు
1.ముత్యాల బాలాజీ
2.చెరుకూరి నాగక్ష్మి సాయి చంద్రిక
3.ది.అఫీషియల్ రిసీవర్ ...రెస్పాండెంట్స్

పై నెంబరర్ I.P లో పిటీషనర్ షెడ్యూల్ దాఖల ఆస్తిపై పిటిషన్ వేసినారు. అందు1వ రెస్పాండెంట్, 2వ రెస్పాండెంట్‌కు లాలూచీగా వ్రాసిన దస్తావేజు నెం.9272/2023 Dt.**14-09-2023,** SRO Palakol చెల్లదని మరియు సదరు ఆస్తిపై పిటీషనరుకు రావల్సిన బాకీ రాబట్టగలరని సదరు ఆస్తికి అఫీషియల్ రిసీవరు, ఏలూరు వారు అడ్మినిస్ట్రేషన్ చేయుదురు అని పై నెంబర్ పిటీషన్ దాఖలు చేయడమైనది. కావున ఈ దిగువ షెడ్యూల్ దాఖల ఆస్తిపై రెస్పాండెంట్స్ మరియు ఎవరికైన ఆక్షేపణలు ఉన్నచో ది.23-07-2025వ తారీఖున ఉదయం 10.30 ని॥లకు స్వయంగా కాని ప్లీడర్ ద్వారా గాని పైకోర్టు యందు హాజరు అయ్యి మీ ఆక్షేపణలు తెలుపగలరని ఇందుమూలముగా ప్రకటించడమైనది.

షెడ్యూలు

పశ్చిమ గోదావరి జిల్లా, పాలకొల్లు, పాలకొల్లు SRO, ఎలమంచిలి రెవెన్యూ మండలం, కొంతేరు, అడవిపాలెం, పంచాయితీ ఏరియా కొంతేరు విలేజ్, R.S.No.259/2, R.S.No.259/3 అసెస్‌మెంట్ నెం.120 క్రొత్త డోర్‌నెం.2-20, బిల్డింగ్, 194-00 చ॥గ॥ల విస్తీర్ణం హద్దులు :
తూర్పు: 6 అడుగుల వెడల్పు రోడ్డు.
పడమర: ముత్యాల సుబ్బారావు బిల్డింగ్ స్థలం.
ఉత్తరం: పాలకొల్లు - దొడ్డిపట్ల మెయిన్ రోడ్డు.
దక్షిణం: ముత్యాల చినభద్రయ్య బిల్డింగ్ స్థలం.

కె.అమరేశ్వరరావు
నరసాపురం అడ్వకేట్.
తేది.20-07-2025 సెల్: 9063777879

ప్రకటన

మహారాజశ్రీ భీమవరం సీనియర్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో

Dr.I.P.No.15/2025

శ్రీ దాసరి సుబ్రహ్మణ్యం ...పిటీషనర్
మరియు
బుద్ధరాజు ఆంజనేయరాజు మరియు వగైరాలు ...రెస్పాండెంట్స్

1వ రెస్పాండెంట్ : బుద్ధరాజు ఆంజనేయ రాజు, తండ్రి రామచంద్రరాజు, చినమిరం గ్రామం, భీమవరం మండలం, పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం.
2వ రెస్పాండెంట్ : బుద్ధరాజు రామలింగరాజు, తండ్రి రాఘవరాజు, చినమిరం గ్రామం, భీమవరం మండలం, పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం.
3వ రెస్పాండెంట్ : వేంద్ర లక్ష్మణస్వామి, తండ్రి నరసింహమూర్తి, ఎన్.ఆర్.పి.అగ్రహారం గ్రామం, ఉండి మండలం, పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం.
4వ రెస్పాండెంట్ : కనకాల దుర్గారావు, తండ్రి బాబూరావు, చినమిరం గ్రామం, భీమవరం మండలం, పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం.
5. తిరుమల రామకృష్ణ, తండ్రి రాము, కృష్ణ ఫ్యాక్టరీ, చినమిరం గ్రామం, భీమవరం మండలం, పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం.
6. ది.అఫీసియల్ రిసీవర్, పశ్చిమ గోదావరి జిల్లా, ఏలూరు.

పై నెంబర్ పిటిషన్‌లో పిటిషనర్ అయిన దాసరి సుబ్రహ్మణ్యం గారిని ఇన్సాల్వెంట్‌గా ఉత్తర్వులు జారీ చేయమని మరియు అతని తాలుకా ఆస్తులను అఫీసియల్ రిసివర్ గారిని అడ్మినిస్టరు చేయమని శ్రీయుత పై వారి కోర్టులో పిటిషన్ దాఖలు చేసుకొని యున్నారు. దానిపై ప్రజానీకానికి ఎవ్వరికైనను ఏమైన అభ్యంతరములు ఉన్నయెడల **ది.11-08-2025 తేదీన ఉదయం గం.10.30 ని॥లకు** శ్రీయుత పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి వారి ఆక్షేపణలు తెలియచేసుకొనవలెను.

మల్లుల శ్రీనివాసరావు
ప్రాంతం: భీమవరం వాది తరుపు అడ్వకేట్
ది.19.07.2025 భీమవరం. సెల్:9441170494